




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





వెలగపూడిలో సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో సీఎం దంపతులు, నారా లోకేష్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నా చిత్రం **వార్తా ప్రభ, అమరావతి**


సంపుటి : 24 | సంచిక : 41 | ది. 10-04-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-


# రాష్ట్ర సొంత ఆదాయ వనరులు పెరిగితేనే అసలైన వృద్ధి

## పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి
## ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 9 : (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**పన్నుఎగవేతలు ఉండకూడదు :** మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

**రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి :** 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది.

**నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్ :** కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు.

# తెలంగాణలో బీజేపీని అధికారంలోకి రానివ్వం - రేవంత్ రెడ్డి

- అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం
- తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఆ పార్టీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని విజ్ఞప్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** పేదలు, బలహీన వర్గాల అభివృద్ధికి రాహుల్ గాంధీ చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ సూచించిన విధంగా తాము తెలంగాణలో కుల గణన చేసి చూపించామని, దీనిపై ఆయన లోక్‌సభలో మాట్లాడాతారనే భయంతో ఆయనకు మోదీ మైక్ ఇవ్వ లేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలోఆయన ప్రసగిస్తూ బీజేపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో తాము బీజేపీకి అవకాశం ఇవ్వమని, వల్లభాయ్ పటేల్ పుట్టిన గుజరాత్ గడ్డపై నుంచి తాను చెబుతున్నానని తెలిపారు. తాము నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో తమకు స్వాతంత్ర్యం వచ్చిందని, అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉందని వెల్లడించారు.

**బీజేపీని ఓడించే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది :** తమకు వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం ఇచ్చారని, సోనియా గాంధీ తమకు తెలంగాణ అందించారని అన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో తాము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వమని, బీజేపీని అడ్డుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేందుకు తాను ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాలను తీసుకొని వెళుతున్నామని, రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలి : భారత దేశంలో బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులని ఆరోపించిన రేవంత్ రెడ్డి నాడు బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ గాంధీ నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధపడాలని సూచించారు. మోదీ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా సమావేశమయ్యామని, గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని రేవంత్ తెలిపారు. గాడ్సే ఆలోచన విధానాన్ని వ్యాపింపజేసేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలని అన్నారు.గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలని, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చారని, అందుకు వ్యతిరేకంగా రైతులు 14 నెలలు ధర్నా చేసినా చర్చలకు పిలవలేదని ఎద్దేవా చేశారు. మోదీ మణిపూర్‌లో మంటలు రాజేసి దేశ నలు మూలల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోదీ చేశారని ధ్వజమెత్తారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందాలి

- ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన శిబిరాలు నిర్వహించాలి
- డివిజన్ స్థాయి సమావేశాలు క్రమంతప్పకుండా జరగాలి
- డీవీఎంసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు




**విజయవాడ., ఏప్రిల్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా, కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల రక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం-జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. అట్రాసిటీ కేసుల విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం, క్షేత్రస్థాయిలో పౌర హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరిహారం అందించేందుకు, కేసుల సత్వర విచారణలో ఎలాంటి అవరోధాలు ఎదురుకాకుండా చూడాలని, కులధ్రువీకరణ, మెడికల్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. 2022, ఏప్రిల్ 4 నుంచి ఇప్పటి వరకు చూస్తే తిరువూరు డివిజన్‌లో పది కేసుల్లో బాధితులకు రూ. 10,75,000, విజయవాడ డివిజన్‌లో 150 కేసుల్లో బాధితులకు రూ. 1,78,21,250, నందిగామ డివిజన్‌లో 56 కేసుల్లో బాధితులకు రూ. 65 లక్షలు మేర మొత్తం 216 కేసుల్లో దాదాపు రూ. 2.54 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు కూడా క్రమంతప్పకుండా జరిగేలా ఆర్‌డీవోలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ 2023, డిసెంబర్ 21 నుంచి 2024, డిసెంబర్ 31 వరకు పశ్చిమ, దక్షిణ, ఉత్తర, మధ్య డివిజన్లతో పాటు నందిగామ డివిజన్, మైలవరం డివిజన్, మహిళా పీఎస్ పరిధిలో వేధింపుల నిరోధక చట్టానికి సంబంధించి 31 పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్, 30 పెండింగ్ ట్రయల్ కేసులు ఉన్నట్లు వివరించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 'మ్యాగ్జిమం టాక్సేషన్.. మినిమం రిలీఫ్'గా తయారైన కేంద్ర విధానం: కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి):** పెట్రో, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపుతో పౌరుల జీవితాలు అతలాకుతలం అవుతాయన్నారు. భూటాన్, శ్రీలంక, పాకిస్థాన్ కంటే భారత్‌లోనే పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

# అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఏపీ సరైన వేదిక

- ముంబయిలో జరుగుతున్న దక్షిణాసియా 20వ హొటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో జాతీయ,అంతార్జాతీయ హొటల్స్, ట్రావెల్స్ ప్రతినిధులతో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- తొలి రోజు దాదాపు 20కి పైగా ప్రముఖ సంస్థలతో భేటీలు..ఏపీకి రమ్మని ఆహ్వానాలు
- ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ



**అమరావతి: ఏప్రిల్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హొటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 8-10 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హొటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హొటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హొటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హొటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు. అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హొటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి,అమరావతి,రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హొటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు. భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పోలీస్ శాఖకు క్షమాపణ చెప్పాలి

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి - ఏప్రిల్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని జగన్ పోలీసులకు వెంటనే క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసులపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గమైనవని పోలీసుల బట్టలు ఊడదీసి కొడతానని ఒక మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనడం సిగ్గుచేటు అన్నారు. పోలీసు శాఖలో మహిళల పోలీసులు ఉన్నారని జగన్ కు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగాల్లో మహిళా పోలీసులు ఉన్నారని తెలిసి మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా జగన్ చేసిన వ్యాఖ్యలు ఉన్నాయని జగన్ వెంటనే పోలీసు శాఖకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షి తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని తెలుగుదేశంపై విష ప్రచారం చేస్తున్నారని విద్వేషాలు రెచ్చగొడుతున్న సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర హెూం మంత్రి అనిత పై వైసీపీ నేత కళ్యాణ్ విమర్శిందాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలు వైసిపికి వెన్నతో పెట్టిన విద్య అని వైసిపి లో ఉన్న లీడర్లు కూడా సిగ్గు శరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వైసిపి చేసే తప్పుడు ఆరోపణలు, సాక్షి ప్రచురించే తప్పుడు కథనాల వల్లే వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి అండ్ కో ఇకనైనా సిగ్గు తెచ్చుకొని పోలీస్ శాఖకు క్షమాపణ చెప్పి, వాళ్ల వ్యవహార శైలి మార్చుకుంటే తప్ప రానున్న కాలంలో ఒక్క సీటు కూడా గెలవలేరని జోష్యం చెప్పారు.

# అనాధ బాలలకు ఆకలి తీర్చిన ఈమని మురళీ

## వసంత పుట్టినరోజు సందర్భంగా 200 మంది బాలలకు పౌష్టికాహారం అందజేసిన ఈమని




**జి.కొండూరు:ఏప్రిల్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు తమ పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నప్పటికీ ఆయన అనుచరులు వసంత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సామజిక సేవాకార్యక్రమాలు నిర్వహించారు. జి.కొండూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన మైలవరం నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈమని మురళీకృష్ణ తాగం ఫౌండేషన్ (చెన్నై ఆధారిత ఒక ప్రజా సంస్థ) సహకారంతో 200 మంది అనాధ బాలబాలికలకు బుధవారం పౌష్టికాహారం అందజేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు పుట్టిన వేళ ఈమని మురళీకృష్ణ అందజేసిన డొనేషన్ తో తాగం ఫౌండేషన్ వారు అనాధ బాలల మధ్య ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈమని మురళీ ఇచ్చిన డొనేషన్ తో 200 మంది అనాధ బాల బాలికలకు బిర్యానీతో కూడిన భోజనం, కేకులు, చాక్లెట్స్ అందజేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజున అనాధ బాలబాలికల ఆకలి తీర్చిన ఈమని మురళీ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని పలువురు తెదేపా శ్రేణులు ప్రశంసిస్తున్నారు.

## సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ మృతి తీరని లోటు.

**ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే గాంధి**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమరగొని శంకర్ గౌడ్ మృతి చెందిన విషయం తెలియగానే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజా గూడలో వారి నివాసానికి వెళ్లి శంకర్ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఏసి చైర్మన్ అరికపూడి గాంధీ.శంకర్ గౌడ్ మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని,ఆయన మరణం తీరని లోటు అని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నాను అని,వారికి సద్గతి ప్రాప్తించాలని,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్,బాలింగ్ గౌతమ్ గౌడ్,మంత్రిప్రగడ సత్యనారాయణ,వెంకటేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాలు,



**జవహర్ నగర్, ఏప్రిల్, 9:(వార్తా ప్రభ)** అంబేద్కర్ నగర్-2 అంగన్ వాడి కేంద్రం లో పోషణ పక్వాడా కార్యక్రమం రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అల్వాల్ ప్రాజెక్ట్ అధికారి (సిడిపిఒ) స్వాతి, జవహర్ నగర్ సెక్టార్ సూపర్ వైజర్ ధనలక్ష్మి, హాజరయ్యారు. బుధవారం కార్యక్రమంలో బాగంగా తల్లి పాల ప్రాముఖ్యత, కేవలం. తల్లిపాలు మరియు బిడ్డ మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డను ఈ సమాజాని అందించగలరని, ముఖ్యమైన పాత్ర ప్రతి తల్లిదేనని దేశం యొక్క అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర తల్లిదేనని బాలింతలకు సూచించడం జరిగింది. కార్యక్రమం అనంతరం బాలింతల గృహాలు దర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి.జయ, హెల్పర్ నాగమణి మరియు, ల్లలు, బాలింతలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన దుంపటి కిషన్ రూ.52,500/- కాదలి దుర్గాప్రసాద్ రూ.40,000/- ముచర్ల రమాదేవి రూ.30,000/- లకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా మారిందాన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి, పేదల పెద్దన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమమే, ప్రజా శ్రేయస్సే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే రేవంతన్న ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో బి.శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సంజీవ్ కుమార్, అరుణ్ కుమార్, మాక్బుల్, మోటే శ్రీనివాస్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ సాయి శ్రీనాయీ బ్రహ్మణ సంక్షేమ సేవా సంఘం డివిజన్ అధ్యక్షుడిగా దేవరపల్లి కోటి



**గుడివాడ ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి):** బిసీల ఐక్యతకు, బలోపేతానికి కృషి చేసిన దేవరపల్లి కోటిని మళ్ళి గుడివాడ డివిజన్ శ్రీసాయి నాయీ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని మాజీ అధ్యక్షుడు వికృతి పోతురాజు అన్నారు. బుధవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీ దేవరకొండ నాగన్న సత్రంలో గుడివాడ డివిజన్‌స్థాయి సాయి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ స్థాయి అధ్యక్షుడుగా దేవరపల్లి కోటి, ప్రధాన కార్యదర్శిగా చిర్లపు దుర్గారావు, కోశాధికారిగా వికృతి సత్యం, గౌరవ అధ్యక్షుడిగా వికృతి పోతురాజు, సలహాదారుడిగా కొల్లి రాఘవయ్య, ఉపాధ్యక్షులుగా తేనేటి వెంకట ప్రాణేశ్వరరావు, మణేశ్వరరావు లు కార్యదర్శులుగా సుబ్రహ్మణ్యం, రాఘవయ్య, సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీని పలువురు పూలమాలలతో అభినందనలు తెలియజేశారు.

# సిరి బేకరీ కేక్స్, స్వీట్స్ మరణానికి లిఫ్ట్, ఆసుపత్రికి బెస్ట్!!

- "2022 కెమికల్ ఫ్లేవర్స్"తో కేకుల తయారీ
- మురుగు కంపు ముడి పదార్థాలతో పఫ్స్ మేకింగ్
- "బైక్ ఇంజన్ ఆయిల్"ను తలదన్నే నూనెతో స్వీట్స్
- తనిఖీల్లో 20వేల జరిమానా విధించిన ఆర్.ఎం.సి.
- జనాలను చంపేయండయ్యా.... కావాల్సింది బిజినెస్ కదా
- జీరో క్వాలిటీ దందాతో లక్షలు సంపాదిస్తున్న బేకరీ మాఫియా
- మట్టి కొట్టుకుపోతావ్ అంటూ శాపనార్థాలు పెడుతున్న కస్టమర్లు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన లక్ష్మీ నగర్ లోని సిరి బేకరీ కేక్స్ మరణానికి లిఫ్ట్ లాగా, ఆసుపత్రి పాలై బెడ్ రెస్ట్ కు బెస్ట్ లాగా మారింది. ప్రజలు అనారోగ్యము బారిన పడి ఆసుపత్రిల పాలు కావడానికి ఆపన్న హస్తము అందిస్తున్నది. ఎవడెక్కడ పోతే ఏంటి, ఎవడు చస్తే మాకేంటి... మాకు కావలసింది బిజినెస్ మాత్రమే, లక్షలు సంపాదించడానికే అని జీరో క్వాలిటీ దందాలు నిర్వహిస్తున్నారు బేకరీ మాఫియా. వివరాల్లోనికి వెళితే రామగుండం నగర పాలక సంస్థ శానిటేషన్ అధికారులు బుధవారం సిరి కేక్స్ అండ్ మోర్ బేకరీలో తనిఖీ నిర్వహించగా అధికారుల కళ్ళకు బైర్లు కమ్మాయి అంటే అక్కడ ఏమి జరిగిందో క్లుప్తంగా చదవండి. 2022 సంవత్సరం డిసెంబర్ ఎక్స్పైరీగా ఉన్నటువంటి కెమికల్ ఫ్లేవర్స్ ఇంగ్రిడియంట్స్ 2025 సంవత్సరంలో సైతం కేకులు, స్వీట్స్ తయారు చేయడానికి వాడుతున్నారంటే మనం ఎంత డేంజరులో ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. పురుగులు పట్టిన, ముక్క వాసన పట్టినటువంటి ముడి పదార్థాలతో ఎగ్ పఫ్స్, కర్రీ పఫ్స్, పన్నీర్ పఫ్స్, సమోసా తయారు



చేస్తున్నారు. బైక్ ఇంజన్ ను తలదన్నే నల్లని నూనెలో స్వీట్స్ తయారు చేస్తున్నారంటే అబ్బబ్బ...అబ్బబ్బ..... అవి మామూలు స్వీట్స్ కాదు నాయనా.... ఫ్లెక్సీలో దండేసి పెట్టే ఫోటో అవకాశం కోసం తయారు చేస్తున్న స్వీట్స్ అని రామగుండం నగరపాలక సంస్థ సంబంధిత శాఖ అధికారులు 20వేల రూపాయల జరిమానా విధించి విషయాన్ని మీడియాకు తెలియపరచిన అనంతరం కస్టమర్లు, చుట్టుపక్కల షాపుల వారికి, మీడియా ద్వారా తెలుసుకున్న ప్రజలకు ఓరి నాయనో ప్రజలను చంపడానికి బేకరీ పెట్టావా బద్మాష్, అని నానా బూతులు తిడుతున్నారు. మరికొందరు రెండు మెట్లు ఎక్కి మట్టి కొట్టుకుపోతావు, దేవుడు చూస్తాడు, పురుగుల పడి చస్తావు అని వివిధ రకాలుగా శాపనార్థాలు పెడుతున్నారు. ఏది ఏమైనా తల్లిదండ్రులారా చిన్న పిల్లలు ఇష్టంగా తినే స్వీట్స్, కేక్స్, పఫ్స్ విషయంలో జాగ్రత్తలు వహించండి. అద్దాల మేడ లాంటి బేకరీలను చూసి క్వాలిటీ బాగుంటుంది అని భ్రమలో పడకండి. తస్మాత్ జాగ్రత్త మీ ఆరోగ్యం మీ చేతిలోనే అని నిపుణులు, అధికారులు హెచ్చరిస్తున్నారు.

# విద్యార్థుల పక్షపాతి ఎన్.ఎస్.యు.ఐ.!!

- దేశ రాజకీయాల్లో, మార్పుల్లో ప్రభంజనం
- లాఠీ దెబ్బలను తట్టుకుని నిలిచిన శక్తి
- విద్యార్థుల హక్కుల కోసం పోరాడే ఏకైక యూనియన్
- ఎన్.ఎస్.యూ.ఐ. ఇండియాకా హమేశా ఆద్మీ
- ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థుల పక్షపాతి ఎన్.ఎస్.యు.ఐ. అని ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఎన్.ఎస్.యు.ఐ. 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ క్రమంలో నాయకులు ఉదయ్ రాజ్ మాట్లాడుతూ.... ఎన్.ఎస్.యు.ఐ. దేశ రాజకీయాల్లో, మార్పుల్లో ప్రభంజనం అని అన్నారు. 1971వ సంవత్సరంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎన్.ఎస్.యు.ఐ.ఆవిర్భవించిందని, విద్యార్థుల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతుందని తెలిపారు. ఎన్నో పోరాటాల్లో,



ఉద్యమ సమయంలో లాఠీ దెబ్బలను తట్టుకుని నిలిచిన శక్తి అని అన్నారు. ఎన్.ఎస్.యూ.ఐ. ఇండియాకా హమేశా ఆద్మీ అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పి. జె.కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

- ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కె.నరసింహా





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9 : (వార్తాప్రభ)** : వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పి. జె. కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కైలాష్ హిల్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సిఐ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, అనంతరం ఎస్. ఐ.అప్పారావు మాట్లాడుతూ... యువత సమాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలి అని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, పిజి కుటీరం ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వాసాల సాయితేజ, ముత్యపాగ శ్రీశైలం,నామా మోహన్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, దుర్గా తో పాటు ధాత రంజిత్ రెడ్డి, స్థానిక విలేకరులు వాసాల బాలరాజ్, ఎల్లంపల్లి నర్సింహులు, రాగాల ఆనంద్, జెల్ల శివ, గోపిశెట్టి అనిల్, సోమిరెడ్డి,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే వక్ఫ్ చట్టం

***13 న జరగబోయే వక్ఫ్ బచావో ర్యాలీని జయప్రదం చేయండి***

***డిసీసీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్***




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, వక్ఫ్ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు దశల వారిగా నిరసన చేపడతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాలేద్ సైఫుల్లా అన్నారు. కొత్తగూడెం మైనారిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అన్ని మత, సామాజిక సంస్థల సమన్వయంతో దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని తెలిపింది. సవరణలను పూర్తిగా రద్దు చేసే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. దేశంలోని ముస్లిం సమాజం ఎలాంటి భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై తమతో కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టనున్న వక్ఫ్ బచావో ర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, సెక్రటరీ గౌస్ పాషా, టౌన్ అధ్యక్షులు జానీ పాషా, వైస్ ప్రెసిడెంట్ అక్బర్ బాయ్, జనరల్ సెక్రటరీ ఖామర్ బాయ్, చుంచుపల్లి మైనారిటీ అధ్యక్షులు గోరేబాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి ఊతం ఇవ్వడం సింగరేణి బాధ్యత!!

- భూగర్భ జలాల పెంపుకై ప్రత్యేక ప్రణాళికలు
- జీవావరణ వృద్ధికై నీటి బిందువు - జల సింధువు
- ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** పర్యావరణానికి ఊతం ఇవ్వడం సింగరేణి బాధ్యత అని ఆర్జీవన్ ఏరియా ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్ అన్నారు. ఈ మేరకు బుధవారం సింగరేణి నీటి బిందువు జలసింధువు అనే కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి ఉపరితల గని పరిసర ప్రాంతాల్లో సుమారు 6.26 హెక్టార్ల విస్తీర్ణంలో ఏడు ట్యాంకుల నిర్మాణం కోసం అనువైన స్థలాలను అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మీడియాతో మాట్లాడుతూ...... సింగరేణి వ్యాప్తంగా మైనింగ్ ప్రాంతాలలో భూగర్భ జలాల పెంపుకై ప్రత్యేక ప్రణాళికలు చేపట్టినట్లు తెలిపారు. జీవావరణ వృద్ధికై నీటి బిందువు - జల సింధువు బృహత్తర కార్యక్రమమం అని అన్నారు. పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయడానికి సిఎండి బలరాం నాయక్ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు, సాగునీటి అవసరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ఇన్స్పెక్షన్ లో ఎస్ఓటు జిఎంతో పాటు ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్.సి. సివిల్ వరప్రసాద్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్ ఉన్నారు.

## ప్రమాదం అంచున వాహనదారులు..

**-పిన్నమనేని వేణుగోపాలరావు**



**గుడివాడ :ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** గుడివాడ -ముదినేపల్లి రోడ్ లో దొండపాడు కాలువ వంతెన దగ్గర నుండి నటరాజ్ రైస్ మిల్లు వరకు రోడ్డుపక్క కాలువలో మట్టి తీసి రోడ్డు మార్జన్ లో తారు రోడ్డు మీద వరకు వేయుట వలన వాహనాలు ఒకదానికి ఒకటి క్రాస్ చేసేటప్పుడు మట్టి గుట్టల మీదకువెళ్లి ప్రమాదాలు జరుగుచున్నయనీ స్థానికులు వాపోతున్నారు. సుమారు గత రెండు నెలల నుంచి ఎన్నో యాక్సిడెంట్లు జరిగినవి కావున తక్షణమే సంబంధిత అధికారులు మట్టి గుట్టలను తొలగించ వలసిందిగా మానవతా సంస్థ గుడివాడ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## పౌష్టికాహార పక్షోత్సవంపై అవగాహన..



**గుడివాడ ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** : ఈనెల 8 నుంచి 22 వరకు పోషణ పక్షోత్సవాలు ప్రతి వార్డులో నిర్వహించాలనీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి (ఏసిడిపిఓ) య మ్. పద్మావతి అన్నారు. గుడివాడ పట్టణ పరిధిలోని శ్రీరాంపురం, 9వ వార్డు అంగన్‌వాడీ సెంటర్‌ల నందు పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏసిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ.. గర్భం దాల్చిన నుంచి బిడ్డకు 24 నెలలు వచ్చేవరకు కాలన్ని 1000 డేస్ కాలం అంటారన్నారు. అలాగే లబ్ధిదారులు స్వయంగా తమంతట తాము పోషన్ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయటం గూర్చి తెలియజేశారు. కమ్యూనిటి ఆధారిత నిర్వహణ, పిల్లలలో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి మరియు ఆరోగ్యమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చూడాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె. నాగజ్యోతి, సచివాలయం ఎంఎస్‌కె లు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న ఛలో కలెక్టరేట్..

**కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధించాలి.. భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) పట్టణ కార్యదర్శి రేపాని కొండ**



**గుడివాడ ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా మచిలీ పట్నం లో ఏప్రిల్ 24వ తారీఖున భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునర్ధించాలని కలెక్టరేట్ ముందు ధర్నాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరిం చుకోవడానికి భవన నిర్మాణ కార్మికులు వేలాదిగా పాల్గొని కార్మికుల యొక్క గొంతు అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) పట్టణ కార్యదర్శి రేపాని కొండ కోరారు. బుధవారం గుడివాడ -సిఐటియు ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో కొండ మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని మేము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి తమ ఎన్నికల మ్యానిఫెస్టో కూడా రూపొందుపరిచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తుంది నేటికీ హామీ అమలకు ప్రభుత్వం ప్రయత్నించలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును తక్షణమే పునర్ధించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 24వ తారీకున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో అత్యధికంగా భవన నిర్మాణ కార్మికులు వేలాదిగా పాల్గొని ఏపీ బిల్డింగ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపునిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టాపి వర్కర్స్ యూనియన్ ఓలేటి సీతారామయ్య, నవ నిర్మాణ రాడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ ప్రెసిడెంట్ దాస్ శ్యాంప్రసాద్, గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు రాజులపాటి బాబ్జి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ పట్టణ ప్రెసిడెంట్ కోరం రాజు, ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ ఉపాధ్యక్షులు బండి శీను. వడ్డెర వృత్తిదారుల సంఘం తురక ఏసు, గుడివాడ గాంధీ, తురక అంజి, శీను, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వసంత పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేసిన బొమ్మిన కోటి.:



**రెడ్డిగూడెం ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం మండలంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరాంపురం, రెడ్డిగూడెం గ్రామాల్లో జరిగిన వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు నాదెండ్ల చెన్నకేశవరావు పాల్గొన్నారు. టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు ద్వారా లిఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కార్యాలయంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు(అన్న సంతర్పణ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు చాపమడుగు చంద్రం, టిడిపి యువ నాయకులు తేజ, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఏడవ పోష్టికాహార పక్షోత్స వాలు



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 9( వార్త ప్రభ )** ఐసిడిఎస్ చిలకల్లు ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ లక్ష్మీ భార్గవి మరియు ఏసి డిపో నాగమణి మేడం ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం బుధవారం పెనుగంచిప్రోలు గ్రామంలో ఒకటో అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఒక ఉద్దేశం 1000 కేర్ అంటే1000 రోజుల సంరక్షణ అంటే ఒక స్త్రీ గర్భం దాల్చిన దగ్గరనుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తీసుకున్న సంరక్షణ 1000 రోజులు సంరక్షణ అంటారు కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్ల తల్లులకు మరియు పెద్దలకు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించి వాళ్ళు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కేలు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్కు కు అనువైన స్థలాన్ని గుర్తించాలి.... కలెక్టర్



**మచిలీపట్నం ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** జిల్లాలో నియోజకవర్గానికి ఒక ఎం ఎస్ ఎం ఈ పార్క్ నెలకొల్పుటకు అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులతో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఎమ్మెస్ ఎం ఇ పార్కు ఏర్పాటు చేయుటకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సో డిఐసి జిఎమ్ వెంకట్రావు, ఏపి ఐఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, మచిలీపట్నం, ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు స్వాతి, హేలా షారోన్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విలువైన సూక్తులు

చదువు వలన వినయము
శ్రేష్టమైన జ్ఞానము
పొందితే బ్రతుకులో
చేకూరును విజయము
సున్నితమే హృదయము
చేయరాదు గాయము
ఉంటేనే మోదము
అవుతుందోయ్! స్వర్గము
ముఖమున దరహాసము
తెచ్చును మధుమాసము
ఇచ్చును చక్కదనము
పెంచును ఆరోగ్యము
పదిమందికి న్యాయము
చేతనైతే సాయము
చేస్తేనే గౌరవము
లేకపోతే పతనము
ఘనమైనది స్నేహము
బలమైనది బంధము




ఎప్పుడూ కోల్పోకు
చేసుకొనుము భద్రము
**–గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ , పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి - సిపియం నిరసన



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో కొండపల్లి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన కరెంట్ ఛార్జీలు , ఇంటి పన్నులు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే ములిగే నక్క పై తాటి కాయ పడిన చందంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ల ధర 50/- రూ పెంచటం మరో పక్క పెట్రోల్ డీజిల్ ధరలు లీటరు కు 2/- రూ పెంచటం ప్రజలపై అధిక భారాలు వేయటం దుర్మార్గం అన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను, కొనుగోలు శక్తి పెంచకుండా ధరలు పెంచితే ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎ విఠల్ రావు, ఇ.కొండలరావు , ఎల్ పార్వతి, కె బేబీ తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో వన్ సెక్టార్ లో పక్షోత్సవ కార్యక్రమం

**చేజర్ల ఏప్రిల్ 9 (వార్తాప్రభ)** మండలంలోని చేజర్ల ఒకటవ సెక్టార్ లోని చేజర్ల పంచాయతీలో పౌష్టికాహార పక్షోత్సవం 15 రోజులు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునీలత ఆదేశాల మేరకు చేజర్ల ఒకటవ అంగన్వాడీ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగినది. గర్భవతులు బాలింతలు మరియు చిన్నారులలో పౌష్టికాహార లోపాన్ని నివారించడం గురించి మరియు 1000 రోజుల సంరక్షణ కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. చిన్నారులలో పౌష్టికాహార లోపం ఉన్న మరియు బరువు తక్కువ గల పిల్లలను గుర్తించి వారు అదనపు ఆహారాన్ని తీసుకునే విధానాన్ని తల్లులకు కలపడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ ఏఎన్ఎం ప్రమీల మహిళా పోలీస్ అనసూయ అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులు బాలింతలు చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.



## గురుకులం ప్రవేశ పరీక్ష కారణంగా పేరెంట్స్ మీటింగ్ వాయిదా




### ఆదూరుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి

**చేజర్ల ఏప్రిల్ 9 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో విద్యా సంవత్సరము 2025%-%26కు సంబంధించి ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి బిఆర్ అంబేద్కర్ గురుకులం ప్రవేశ పరీక్ష 13-04-2025 న జరగునని ఆదూరుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి తెలిపారు.అదే విధంగా 13-04-2025 ఆదివారం నాడు జరగాల్సిన పేరెంట్స్ మీటింగ్ కూడా వాయిదా వేసి తదుపరి తేదీ త్వరలోనే తెలియజేయబడుతుందని ప్రిన్సిపల్ శ్రీమతి శైలజ కుమారి తెలిపారు.విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

## కృష్ణామిల్క్ యూనియన్ ను ప్రగతిపథంలో నడిపిస్తున్న చలసాని ఆంజనేయులు

### అసత్య ఆరోపణలు ఖండించిన సొసైటీ అధ్యక్షులు



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 9(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వివిధ సంఘ అధ్యక్షులు బుదవారం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. . కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డైయిరి)కి చైర్మన్ గా చలసాని ఆంజనేయులు విజయ డైయిరిని పూర్తినిబద్ధతతో నడుపుతూ అహర్నిశలు పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ కృష్ణామిల్క్ యూనియన్ ను విజయపథం లో నడిపిస్తున్న ఈ తరుణంలో కొంతమంది వ్యక్తులు అనగా కొడాలి ప్రమీల అనే పేరుతో గుర్తు తెలియని మహిళ తో చైర్మన్ చలసానిపై తప్పుడు ఆరోపణలు చేయిస్తూ 9 నిముషాల వీడియోను మీడియా లో రిలీజ్ చేసారు, అంతేకాక కొంతమంది పాలకవర్గ సభ్యులను మరియు ఉద్యోగులను కూడా అందులో యిరికించి, వారు స్త్రీలను అగౌరవ పరిచినట్లుగా కుట్రపూరితంగా అబద్ధపు ఆరోపణలు చేయించి వారి వ్యక్తిగత మరియు కృష్ణా మిల్క్ యూనియన్ ప్రతిష్టకు బంగం కలిగే వాఖ్యలతో సదరు వీడియోలో చెప్పించారు.ఇదంత ఎవరో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చేయిస్తున్నట్లు అనుమానంగావున్నది. ఈ విడియోలు, పోస్టింగులతో దుష్ప్రచారాలు చేస్తున్న కొడాలి ప్రమీలగా చెప్పుకొనే మహిళ మరియు వారికి సహకరించిన వ్యక్తులను గురించి విచారించి వారిపై చట్టప్రకారం చర్య తీసుకోవాలని పిర్యాదు ఇచ్చారు.కృష్ణా మిల్క్ యూనియన్ పై మరియు చైర్మన్ చలసానిపై చేస్తున్న ఇటువంటి కుట్రపూరిత చర్యలను కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులు తీవ్రంగా ఖండిస్తున్నామని వివిధ గ్రామాలనుండి వచ్చిన సొసైటీ అధ్యక్షులు పిర్యాదు లో పేర్కొన్నారు.

## చైర్మన్ చలసాని పై అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

### పోలీస్ లకు పాల సంఘాల అధ్యక్షులు ఫిర్యాదు



**పెడన ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ ను చైర్మన్ గా చలసాని ఆంజనేయులు విజయ డైయిరిని పూర్తినిబద్ధతతో నడుపుతూ అహర్నిశలు పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ యూనియన్ ను విజయపథం లో నడిపిస్తున్న ఈ తరుణంలో కొంత మంది వ్యక్తులు కొడాలి ప్రమీల అనే పేరుతో చైర్మన్ పై తప్పుడు ఆరోపణలు చేయిస్తూ వీడియోను రిలీజ్ చేసారు. అధ్యక్షులు కొంతమంది పెడన పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. అంతేకాక కొంతమంది పాలకవర్గ సభ్యులను ఉద్యోగులను కూడా అందులో యిరికించి వారు స్త్రీలను అగౌరవ పరిచినట్లుగా కుట్రపూరితంగా అబద్ధపు ఆరోపణలు చేయించి వారి వ్యక్తిగత కృష్ణా మిల్క్ యూనియన్ ప్రతిష్టకు బంగం కలిగే వాఖ్యలతో సదరు విడియోలో తెలియచేసారు. ఎవరో కొంతమంది అనుమానస్పద వ్యక్తులు చేస్తూన్నట్లు తెలుసుందనివారు అన్నారు . కనుక ఈ విడియోలు పోస్టింగులతో దుష్ప్రచారాలు చేస్తున్న కొడాలి ప్రమీలగా చెప్పుకొనే మహిళ వారికి సహకరించిన వ్యక్తులను గురించి విచారించి వారిపై చట్టప్రకారం చర్యతీసుకావాలని పెడన పట్టణ పోలీస్ స్టేషన్ యందు మండల పరిధిలోని పెడన సంఘ అధ్యక్షులు అబ్దుల్ ఖయుమ్( హన్ను )రామానుజ వత్తుర్లపల్లి సంఘ అధ్యక్షులు మోతుకూరి వెంకటేశ్వరరావు చెన్నూరు సంఘ అధ్యక్షులు అచ్యుత నాగ వెంకటేశ్వరరావు నడిపూరు సంఘ అధ్యక్షులు ఆత్మూరి రత్న మోహన్ రావు మడక సంఘ అధ్యక్షులు జోగి సుబ్బారావు కూడూరు సంఘ అధ్యక్షులు కాగిత వెంకట్రావు అధ్యక్షులు కంప్లైంట్ ద్వారా సబ్ ఇన్స్పెక్టర్ గారిని కోరడమైనది.

## పోషకాహారం పక్షోత్సవం ఏప్రిల్ 8 నుంచి 22 వరకు



**కృత్తివెన్ను ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను మండలంలోని మునిపెడ హరిజనవాడ అంగన్వాడి కేంద్రం నందు పోషకాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి 1000 రోజులు ప్రాముఖ్యత గురించి తెలియజేసారు.వెయ్యి రోజుల ప్రాముఖ్యత అనగా గర్భస్థదశ నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చేవరకు మధ్య కాలాన్ని వెయ్యి రోజుల ప్రాముఖ్యత అంటారు .ఈ వెయ్యి రోజులు ప్రతి గర్భవతి తీసుకోవలసిన ఆరోగ్య ఆహార జాగ్రత్తల గురించి సూపర్వైజర్ శ్యామల గౌరి తెలిపారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి హెల్పర్ దేవమణి గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొనడం జరిగింది అని.అనంతరం గర్భవతులు తీసుకోవలసిన ఆహారంపై స్లోగన్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## మైలవరం లో ఘనంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు





**మైలవరం ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** :మైలవరం పట్టణంలో టీడీపీ యువ నాయకులు లంక లితీష్ ఆధ్వర్యంలో బుధ వారం స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మైలవరంలోని శాసనసభ్యుని కార్యాలయం లో, గ్రామ పంచాయతీ ఎదురుగా ప్రధాన కూడలి లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి తెలుగు యువత అధ్యక్షుడు భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మైలవరం సామజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,తెలుగు యువత,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు



**మచిలీపట్నం ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కృష్ణా జిల్లా లో ఖాళీగా ఉన్న 16 కాంట్రాక్ట్ ఉద్యోగ నియమకాల భర్తీ కు ఇటీవల ప్రకటన విడుదల చేశారు. గత పిడి సువర్ణ ఈ కాంట్రాక్ట్ ఉద్యోగాల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుల స్వీకరించిన అనంతరం అభ్యర్థులకు ఇంటర్వ్యూ కాల్ లెటర్స్ పంపించారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ నియామక ప్రక్రియ ఆగిపోయింది. నూతనంగా కృష్ణాజిల్లాకు బదిలీపై వచ్చిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ఎం.ఎన్ రాణి ఆధ్వర్యంలో ఆగిపోయిన నియామక ప్రక్రియను తిరిగి కొనసాగించారు. ఇందులో భాగంగా బుధవారం కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన హాల్ లో అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. మొత్తం 122 మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి, నోడల్ ఆఫీసర్స్ స్వరాజ్యలక్ష్మి, వైద్యారోగ్య శాఖ కు సంబంధించిన డాక్టర్ నిరీక్షణ ప్యానల్ మెంబర్ గా ఇంటర్వ్యూ నిర్వహించారు.అభ్యర్థుల విద్యార్హత, గత అనుభవం ను , సామర్థ్యాలను ప్రశ్నించారు. ఇంటర్వ్యూ ఫలితాలను త్వరలోనే వెల్లడిస్తామని జిల్లా అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, మహిళ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఉప్పలమ్మ తల్లి దీవెనలు ఉండాలి - యార్లగడ్డ



**గన్నవరం,ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి ఉప్పలమ్మ తల్లి దీవెనలు ఉండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. టిడిపి నాయకులు కాసరనేని రాజా మైలవరం మండలం, చంద్రాల గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉప్పలమ్మ తల్లి -ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట చేసి కళ్యాణోత్సవం జరిపారు.ఈ సందర్భంగా బుధవారం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ వెంకట్రావు ఉప్పలమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ ప్రజల సుఖశాంతులతో ఉండాలని, నియోజవర్గంతో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. తల్లి ఆశీస్సులతో గన్నవరం నియోజకవర్గాన్ని పూర్తిస్తాయి లో అభివృద్ధి చేస్తానన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. భోజనానంతరం అయన విజయవాడ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, గుండపనేని ఉమా ప్రసాద్, కొమ్మారెడ్డి రాజేష్, దుట్టా శ్రీమన్నారాయణ, కాటూరు విజయవాడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఆక్షన్ లో ఇసుక అమ్మకం మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుకను రెవెన్యూ పోలీస్ ఆధ్వర్యంలో వోల్టా యాక్ట్ ద్వారా స్వాధీన పరుచుకోవడం జరిగింది అని మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తెలిపారు.కోర్టు ఆర్డర్ వచ్చిన అనంతరం ఓపెన్ ఆక్షన్ లో ఇసుక అమ్మకాలు జరుపుతామని ఆమె మీడియాకు తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188